జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 15, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**- అలరించిన కథక్ కూచిపూడి నృత్యాలు**



ఉప్పల్ మార్చ్ 14ప్రజాజ్యోతి ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వైష్ణవి మాణిక్యాల ఆధ్వర్యం లో కూచిపూడి కథక్ నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రాజ రాజేశ్వరీ, గురు వందన, నటేశ కౌతం, ద్రుపద్, మామవతు శ్రీ సరస్వతి, అష్టపడి, జతిస్వరం, తీన్తాల్, భో శంభో, ముద్దుగారే యశోద, సూఫీ అంశాలను కూచిపూడి గురువు వైష్ణవి మాణిక్యాల కథక్ గురువు రాధికా అరోరా శిష్య బృందం ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు రమణి సిద్ధి విచ్చేసి కళాకారులను అభినందించారు.

# కో-ఆప్షన్ పదవులు దక్కేదెవరికో..?




**- చేవెళ్ల మున్సిపాలిటీలో రాజకీయ ఉత్కంఠ**
**- నోటిఫికేషన్ విడుదల.. 19 వరకు దరఖాస్తులు**
**- నలుగురికే అవకాశం.. ఆశావహుల హడావుడి**
**- ఎమ్మెల్యే చుట్టూ నేతల ప్రదక్షిణలు**

చేవెళ్ల, మార్చి 14 (ప్రజా జ్యోతి):
చేవెళ్ల మున్సిపల్ పరిధిలో కో--ఆప్షన్ సభ్యుల రాజకీయాలు వేడెక్కుతున్నాయి. కో--ఆప్షన్ సభ్యులుగా ఎవరికి అవకాశం దక్కుతుందన్న అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కో--ఆప్షన్ బరిలో ఉన్న ఆశావహుల సంఖ్య అధికంగా ఉండటంతో తీవ్ర పోటీ నెలకొంది. ఎవరికి అవకాశం దక్కుతుందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.చేవెళ్ల పురపాలక సంఘంలో కో--ఆప్షన్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో స్థానిక రాజకీయ వర్గాల్లో కదలికలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తై చైర్మన్,

వివరాలు 5లో..

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజా పాలన అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్ద షాపూర్ లో మెగా వైద్య శిబిరం**
**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, డిఎంహెచ్ఓ లలితా దేవి, సర్పంచ్ సునీత సత్యనారాయణ**




రాజేంద్రనగర్, మార్చి 14 (ప్రజా జ్యోతి) ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య



# కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్‌తో భేటీ అయిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**-సదరన్ కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్**

బోయిన్ పల్లి, మార్చి 14.(ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ సదరన్ కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్ర శనివారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా 8 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నూతన బిల్డింగ్ బైలాస్‌కు తక్షణ ఆమోదం ఇవ్వాలని, చిన్న ప్లాట్లపై అమలవుతున



# వికారాబాద్‌లో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

**- కలెక్టర్ దీపక్ తివారి**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 14(ప్రజా జ్యోతి): జిల్లాలో గృహ అవసరాలకు ఉపయోగించే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. గృహాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్-పీజీ సరఫరా పూర్తిగా అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో అవసర మైన మేర గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడానికి పగడ్బందీగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా మరియు మండల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని

# సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలి

**- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**
**- ప్రగతి ప్రణాళికలో గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం**
**- ప్రతి సంక్షేమ పథక లబ్దిని పేదవారంతా పొందాలి**
**- అధికారులు పథకాల ప్రాధాన్యతను వివరించాలి**



# కంటోన్మెంట్ బోర్డును సందర్శించిన కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్రకు ఘన స్వాగతం

**- రూ.18.50 కోట్ల అభివృద్ధి పనులపై పీడీ దృష్టికి నర్మద**

**- కంటోన్మెంట్ సమస్యలపై పీడీ రవీంద్రతో నర్మద సమావేశం**




**బోయిన్‌పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ (పీడీ) రవీంద్ర శనివారం స్థానిక కంటోన్మెంట్ బోర్డును సందర్శించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కంటోన్మెంట్ పరిధిలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా బానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ గతంలో తాను కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షురాలిగా, బోర్డు సభ్యురాలిగా ఉన్న సమయంలో రవీంద్ర గారు కంటోన్మెంట్ సీఈఓగా పనిచేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కంటోన్మెంట్ కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ హోదాలో మళ్లీ కంటోన్మెంట్‌కు రావడం సంతోషకరమని తెలిపారు. ఇటీవల డిఫెన్స్ శాఖ నుంచి సర్వీస్ ఛార్జెస్ కింద సుమారు రూ. 9 కోట్ల వరకు, గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద సుమారు రూ. 14.50 కోట్ల వరకు నిధులు కంటోన్మెంట్ బోర్డుకు రావడం హర్షణీయమని అన్నారు. అలాగే కంటోన్మెంట్‌లో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి సుమారు రూ. 18.50 కోట్ల వ్యయంతో పనుల జాబితాను రూపొందించి స్థానిక పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ విషయంపై ఎంపీ సానుకూలంగా స్పందించి తమ లేఖతో కేంద్ర ప్రభుత్వానికి పంపించారని, అనంతరం మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ నుంచి స్థానిక బోర్డు సీఈఓకు ఈ పనులపై పూర్తి స్థాయి నివేదిక రూపొందించాలని సూచనలు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్ ప్రాంతంలో ఎఫ్ ఎస్ ఐ 2.0 అమలు చేయాలని, తాము ఇటీవల ఇచ్చిన వినతి పత్రాలపై కూడా దృష్టి సారించాలని, కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన ప్రత్యేక నిధులను త్వరితగతిన విడుదల చేయాలని పీడీని కోరినట్లు తెలిపారు. ఈ అంశాలన్నింటిపై పీడీ రవీంద్ర సానుకూలంగా స్పందిస్తూ కంటోన్మెంట్ బోర్డులో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్, డీఈఓ దినేష్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్ తోపా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్




**శేరిలింగంపల్లి, మార్చ్ 14 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ప్రతి వర్గం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి గ్రామంలోని మస్జిద్ ఈ అక్సా నందు నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు జహంగీర్, నాయకులు గఫర్ ఇతర నాయకులతో కలిసి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, ప్రతి ఇంటిలో ఆనందం నిండాలని కాంగ్రెస్ పార్టీ సీఎం ఏ రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తుంనారని ఆయన అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం సహనం, దాతృత్వం, మానవతా విలువలు మరియు సోదరభావాన్ని మనకు నేర్పించే పుణ్యకాలమని అన్నారు. రంజాన్ సందర్భంగా పేద మరియు మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు చిన్న సహాయం అందించేందుకు ఈ రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహంగీర్, అజీ మ్, మొహరీన్, ముభశేర్, మోయిజ్, షరీఫ్, వసీం, ముస్తఫా, ప్రసాద్, అస్లామ్, రవి రాథోడ్, ఫ్యుజెల్, అజర్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్ల్ మార్క్స్ 143వ వర్ధంతి

**-సిపిఐ మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఇ. ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ మార్చ్ 14(ప్రజా జ్యోతి )** కార్ల్ మార్క్స్ 143వ వర్ధంతి నిజాంపేట్ సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి సిపిఐ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఇ. ఉమా మహేష్, ఏఐటీయూసీ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ తత్వవేత, ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, మహోన్నత వ్యక్తి మార్క్స్ అని కొనియాడారు. అంతరాలు లేని సమా సమాజం నిర్మాణం కోసం శ్రమ దోపిడీని వెతిరేకించి, సమాజ సరిహద్దుల వరకు తరమి కొట్టడం కొరకై తపించిన మహోన్నత వ్యక్తి కార్ల్ మార్క్స్ అని అన్నారు. కమ్యూనిస్టు మేనిఫెస్టో రూపొందించి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదం ఇచ్చిన మహా మనిషి కామ్రేడ్ కారల్ మార్క్స్ అని ఈ ప్రపంచం నుండి భౌతికంగా మనకు దూరమైన రోజుది వారు మనకుఏ భౌతికంగా దూరమైన వారు రేకెత్తించిన సిద్ధాంతం ఆయన రాసిన తత్వశాస్త్రం మనందరినీ ఎప్పుడు తట్టి లేపుతూనే ఉంటుంది అని అలాంటి మహా మనిషి కామ్రేడ్ కారల్ మార్క్స్ కు జోహార్లు మార్క్సిజం వర్ధిల్లాలి కమ్యూనిజం వర్ధిల్లాలి సోషలిజం వర్ధిల్లాలి అని అయన ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల సాధన నాయకులు మేకల నాగేష్, సిపిఐ నిజాంపేట్ డివిజన్ కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి, పి. కవిత, కెవిపిఎస్ నాయకులు ఎన్. బాలుపేరు, మహేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి శ్రీ సాయి బాబా ఆలయ 9వ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహణ

**కుత్బుల్లాపూర్ మార్చ్ 14(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి రాజీవ్ గాంధి నగర్ శ్రీ సాయి బాబా ఆలయ 9వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిలుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సాయి రాజ్, ఏరోళ్ల విష్ణు, ఆలేటి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, బాల బ్రహ్మ చారీ, బుయ్యని శివ, శ్రీనివాస్, సుజాత యాదవ్, జ్యోతి తో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## రోడ్డు కోసం ఎమ్మెల్యేను కలిసిన ఎన్కేపల్లి సర్పంచ్



**చేవెళ్ల మార్చి 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆయన నివాసంలో కలిసి గ్రామానికి రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు, గ్రామ ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే యాదయ్య సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొద్ది రోజులలోనే రహదారి పనులు ప్రారంభించి గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

**- అలరించిన కథక్ కూచిపూడి నృత్యాలు**



**ఉప్పల్ మార్చ్ 14 ప్రజాజ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వైష్ణవి మాణిక్యాల ఆధ్వర్యం లో కూచిపూడి కథక్ నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. రాజరాజేశ్వరీ, గురు వందన, నటేశ కౌతం, ద్రుపద్, మామవతు శ్రీ సరస్వతి, అష్టపడి, జతిస్వరం, తీన్తాల్, భో శంభో, ముద్దుగారే యశోద, సూఫీ అంశాలను కూచిపూడి గురువు వైష్ణవి మాణిక్యాల కథక్ గురువు రాధికా అరోరా శిష్య బృందం ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు రమణి సిద్ధి విచ్చేసి కళాకారులను అభినందించారు.

## యాక్సిడెంట్ జరిగిన వ్యక్తిని పరామర్శించి నిత్యావసర వస్తువులు అందజేసిన సీనియర్ బిజెపి నాయకులు వల్లపు జగన్ యాదవ్



**ఉప్పల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి** శనివారం రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో శ్రీనగర్ కాలనీ నివాసి రాజు అనే వ్యక్తి ఆక్సిడెంట్ గురవడం జరిగింది విషయం తెలుసుకుని వల్లపు జగన్ యాదవ్ వారి నివాసానికి వెళ్లి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాల్లో సతీష్, రమేష్, వెంకటరెడ్డి, బిక్షపతి, ఉపేందర్, ఆనంద్ శ్రీనివాస్ రామబ్రహ్మం బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ కోటగుట్ట పెద్దమ్మ తల్లి బోనాల జాతర

### హోమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు




**కుత్బుల్లాపూర్ మార్చ్ 14(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలోని లాల్ సబ్ గూడ చింతల్చెరువు వద్ద శ్రీశ్రీశ్రీ కోటగుట్ట పెద్దమ్మ తల్లి హోమామ్ నిర్వహించబడింది మరియు బోనాల జాతర ఆదివారం రోజున జరుపబడును , ఈ బోనాల జాతర ఆలయ కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నవి , ఈ బోనాల జాతరకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరుతున్నారు, ప్రతి సంవత్సరం ఇదే రోజున అమ్మవారి బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుంది ఈ ఆలయ కమిటీ సభ్యులు అందరూ హోమంలో పాల్గొన్నారు, ఈ ఆలయ ప్రెసిడెంట్ అంజయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, ఆలయ జన రల్ సెక్రెటరీ అశోక్ కుమార్, ఆలయ ట్రెజరర్ ముత్యపాగ లక్ష్మణ్ మరియు ఆలయ కమిటీ మెంబర్స్, ఆలయ ఆర్గనైజర్స్ నల్ల మందు మురళి గౌడ్, రాజేష్ ఖన్నా గౌడ్, ముత్యపాగ శివకుమార్, దాసరి సురేష్, హర్షవర్ధన్, మరియు ఆలయ కార్యకర్తలు పాల్గొన్నారు

## కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్‌తో భేటీ అయిన ఎమ్మెల్యే శ్రీగణేష్

### -సదరన్ కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మార్చి 14.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ సదరన్ కమాండ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్ర శనివారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 8 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నూతన బిల్డింగ్ బైలాస్‌కు తక్షణ ఆమోదం ఇవ్వాలని, చిన్న ప్లాట్లపై అమలవుతున్న మార్టిగేజ్ విధానంలో మినహాయింపు ఇవ్వాలని, అలాగే ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ ( ఎఫ్ ఎస్ ఐ)ను 1.5 నుండి 2.0కి పెంచాలని కోరారు. అలాగే కంటోన్మెంట్ బోర్డు విలీనం, ఎన్నికలు నిర్వహించడం కేంద్రం నుండి రావాల్సిన సుమారు రూ 1200 కోట్ల సర్వీస్ ఛార్జీలను విడుదల చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై తగిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్ర హామీ ఇచ్చారు.

## పెన్షన్ లేన్‌లో దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న జక్కుల మహేశ్వర్ రెడ్డి

### - దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమంలో జేఎంఆర్ , మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ మహ్మద్ మసీయుల్లా ఖాన్ తదితరులతో కలిసి పాల్గొన్న దృశ్యం.

**బోయిన్‌పల్లి, మార్చి 14. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని న్యూ బోయిన్‌పల్లి, వార్డ్--1 పెన్షన్ లేన్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన దావత్-ఎ-ఇఫ్తార్ కార్యక్రమంలో జేఎంఆర్ అన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ జనాబ్ మహ్మద్ మసీయుల్లా ఖాన్ కూడా హాజరయ్యారు. ఈ ఇఫ్తార్ సమావేశాన్ని బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు జనాబ్ హసీన్ ఖాన్ జనాబ్ మిర్జా రషీద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో అఖీల్ బాబా, హనీఫ్, ఆరిఫ్, ఇర్ఫాన్, తారిఖ్, సమీర్, రిజ్వాన్, ఫరాజ్, ముఖ్తార్, హన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య గౌడ సంఘ ఆధ్వర్యంలో ఎల్లమ్మ విగ్రహం ప్రతిష్ట

**కుత్బుల్లాపూర్ మార్చ్ 14(ప్రజా జ్యోతి )** జగదీర్ గుట్ట కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడు ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వనాథ్0 పంతులు బృందం యాగము నిర్వహించి ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు కార్యక్రమంలో కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షురాలు బింగి ఇందిరా శ్రీహరి గౌడు ధైర్యంగా నిలబడి కాటమయ్య గౌడ సంఘం స్థాపన చేసి శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు టిసిఎస్ మొద్దు నగర్ ఎన్టీఆర్ నగర్ శ్రీనివాస్ నగర్ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ డైరెక్టర్స్ కె విటల్ గౌడ్ డి సాయిల్ గౌడ్ పి మహేష్ గౌడ్ మురళి గౌడ్ గౌడ సంఘం సభ్యులు మహిళలు పాల్గొని విగ్రహ ప్రతిష్ట నిర్వహించిన కాటమయ్య గౌడ సంఘం అధ్యక్షులు బింగి ఇంద్ర శ్రీహరి గౌడు కు ఘనంగా సన్మానించారు టిసిఎస్ గౌడ సంఘం అధ్యక్షులు ఓబీసీ రాష్ట్రీయ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల సంఘాలను కుల వృత్తుల రక్షణ కోసం ప్రత్యేక



చొరవ చూపుతుందని జగద్గిరి గుట్టలో కాటమయ్య గౌడ సంఘానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద గౌడ్ ఆశీర్వాదములతో గౌడ వృత్తి కులవృత్తి ముందుకు కొనసాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ దళిత సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ కిషన్ రావు పద్మశాలి సంఘం మనోజ్ యాదగిరి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రజా పాలన అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం
### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
### 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్ద షాపూర్ లో మెగా వైద్య శిబిరం
### పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, డిఎంహెచ్‌ఓ లలితా దేవి, సర్పంచ్ సునీత సత్యనారాయణ




**రాజేంద్రనగర్, మార్చి 14 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ లలితాదేవి, పెద్ద షాపూర్ గ్రామ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం నేరుగా మెగా వైద్య శిబిరంలో అక్కడికి వచ్చిన రోగులకు అందే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి ఒక్కరికి నేరుగా సేవలందించడం లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో తీపిగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి ఒక్కరికి సేవలు అందించడం, ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ముందుకు వెళుతున్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలన్నారు.

**రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్వో లలితా దేవి మాట్లాడుతూ**

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ఆరోగ్య కార్యక్రమాలకు మార్చి 6 నుండి జూన్ ఆరు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, చిన్నపిల్లలకు ఆరోగ్య టీకాలు, రక్తపోటు షుగర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మ ఒడి, తల్లి ఆరోగ్య శిశు వైద్య సేవలు, క్షయ వ్యాధి గుర్తింపు మరియు పరీక్షలు ఇలాంటివి నిర్వహిస్తూ క్యాన్సర్ పరీక్షలు, హెచ్పీవీటి కాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ రహిత రాష్ట్రంగా నెలకొల్పేందుకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్పివి వ్యాక్సిన్ టీకాను ఇస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపిఓ రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నీరటీ తన్వీరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, సర్పంచులు నీలం మోహన్ నాయక్, కోటేశ్వర్ గౌడ్, రాంగోపాల్, రవి నాయక్, మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, జగన్ గౌడ్,నాయకులు నీరటీ రాజు, మహేందర్ ముదిరాజ్, సత్యనారాయణ గౌడ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, గౌస్ పాషా, డాక్టర్లు, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్‌కు వచ్చిన రక్షణ శాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్రను కలిసి వినతి పత్రం అందజేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

**బోయిన్ పల్లి,మార్చి 14.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్‌కు శనివారం వచ్చిన రక్షణ శాఖ ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్రను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్‌లో ఆదాయ వనరులు తగ్గిపోవడంతో బోర్డు ఆర్థికంగా దెబ్బతిన్న పరిస్థితిని వివరించారు. 2009--11 మధ్య తాను ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయంలో సీఈఓగా పనిచేసిన రవీంద్రతో నాటి పరిస్థితులను గుర్తుచేసుకుంటూ, అప్పట్లో మంచినీటి కోసం రూ. 27 కోట్లు ఖర్చు చేసినప్పటికీ రూ. 110 కోట్ల మిగులు నిధులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సర్వీస్ చార్జీల విడుదలలో కోతలు, టీపీటీ ఆదాయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం, ఆక్ట్రాయ్ టోల్ ట్యాక్స్ రద్దుతో బోర్డు ఆదాయం గణనీయంగా తగ్గిందన్నారు. కంటోన్మెంట్‌లో బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ అమలు చేస్తే ప్రజలకు ఉపశమనం కలగడంతో పాటు బోర్డు ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు. అలాగే హస్మత్‌పేట్‌లోని 29 ఎకరాలు, తుర్కపల్లిలోని 12 ఎకరాల భూములను సద్వినియోగం చేసి కొంతభాగాన్ని ఉద్యోగుల ఇళ్ల స్థలాలకు కేటాయించి, మిగిలిన స్థలాన్ని విక్రయించడం ద్వారా ఆదాయం సమకూర్చవచ్చని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డులకు పదేళ్లుగా ఎన్నికలు జరగకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. ఈ అంశాలపై అధికారులతో సమీక్షించి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ డైరెక్టర్ రవీంద్ర హామీ ఇచ్చారు.



# ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా జబ్బులను ముందే కనిపెట్టి తగు చికిత్స పొందవచ్చు

### - టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** నేను బాగున్నాను నా ఆరోగ్యం బాగుందంటూ ఎవరూ కూడా ఆరోగ్య పరీక్షలు చేయించుకోకుండా ఉండకూడదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. హీరో నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో స్థానిక కాంగ్రెస్ నాయకుడు మందలపు సాయిబాబా చౌదరి కెపి హెచ్బి కాలనీ వసంత నగర్లలో మూడు రోజులు పాటు ఏర్పాటు చేసిన క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని రమేష్ శనివారం ప్రారంభించారు. ఈ సమయంలో వందల సంఖ్యలో మహిళలు పురుషులు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నారు . ఈ శిబిరం నేడు కూడా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం జబ్బులను ముందే కని పెట్టి తగు చికిత్సలు తీసుకోవడం ద్వారా మనిషి పూర్తి జీవితకాలం ఆరోగ్యంగా ఉండగలుగుతాడన్నారు. బాలకృష్ణ ఆధ్వర్యంలోని క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షల మందికి క్యాన్సర్ చికిత్సలు నిర్వహిస్తున్నారని అన్నారు. సంచార వైద్యశాల ఏర్పాటు చేసి నగరంలోని అన్ని ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించి ముందే క్యాన్సర్ రోగులను గుర్తించడం ద్వారా వారికి అవసరమైన చికిత్సలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. బసవతారకం ఆసుపత్రి డాక్టర్ మాట్లాడుతూ మహిళలకు క్యాన్సర్ టెస్టులు నిర్వహించి అప్పటికప్పుడే వాటి ఫలితాలను బట్టి అవసరమైన వారికి తగు సూచనలు సలహాలు చికిత్సలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గాదే శివా చౌదరి, భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి జామా మసీద్‌లో ఘనంగా రంజాన్ తౌఫా పంపిణీ -- మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి)** పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బొల్లారం పరిధిలోని తుర్కపల్లి జామా మసీద్ వద్ద మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారు ముస్లిం సోదరులకు రంజాన్ తౌఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ రంజాన్ మాసం అనేది ప్రేమ, శాంతి, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనసును పవిత్రంగా చేసుకుంటూ, పరస్పరం సహకారం మరియు దాతృత్వ భావనను పెంపొందించుకోవడం ఈ పవిత్ర మాసం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ముస్లిం సోదరులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రంజాన్ తౌఫాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, పండుగల సందర్భంలో పరస్పర ప్రేమాభిమానాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మసీదు వద్ద పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. రంజాన్ తౌఫాల రూపంలో అవసరమైన సరుకులు అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గారి సేవలను ప్రశంసిస్తూ, ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, హఫీజ్ ఉల్లా, శోభన్, దేవేందర్, లోకేష్, యాదగిరి, లింగారెడ్డి, అంజయ్య ం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వనస్థలిపురంలో కొత్తగా కలిగితురాయి వస్త్రాలయం ఘనంగా ప్రారంభం

### - రజిని సాయి చందు

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ వనస్థలిపురం ప్రాంతంలోని పిస్తా హౌస్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన కలిగితురాయి వస్త్రాలయం ఘనంగా ప్రారంభమైంది. రజిని సాయి చందు, సహస్ర సంస్కృతి వేద మీనల్, వేద చెర్రీస్ మరియు కుటుంబ సభ్యులు కలిసి ఈ వస్త్రాలయాన్ని సాయి చందు జ్ఞాపకార్థంగా ప్రారంభించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని వారి ఇద్దరు పిల్లల చేతుల మీదుగా ప్రారంభించడం భావోద్వేగ వాతావరణాన్ని కలిగించింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి చందు జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ప్రార్థించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సాయి చందు అందరితో స్నేహపూర్వకంగా మెలిగే మంచి వ్యక్తి అని గుర్తుచేశారు. ఆయన జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కలిగితురాయి వస్త్రాలయం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో ఈ వస్త్ర ప్రపంచాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కలికితురాయి వస్త్రాలయం ప్రత్యేకతలు గురించి మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అన్ని రకాల చీరలు ఒకే చోట లభించేలా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టు చీరలు, పార్టీ వేర్ చీరలు, డైలీ వేర్ చీరలు, కొత్త డిజైన్లతో కూడిన ఫ్యాషన్ చీరలు ఇలా మహిళలకు కావాల్సిన విభిన్న రకాల వస్త్రాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. నాణ్యతతో పాటు సరసమైన ధరల్లో వస్త్రాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. వచ్చిన అతిథులు ఈ వస్త్రాలయం మొదటి బ్రాంచ్ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వనస్థలిపురం ప్రాంత ప్రజలకు మంచి నాణ్యమైన వస్త్రాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాధికా రామిరెడ్డి పాల్గొన్నారు



# జాతీయ రహదారి వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

### - వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలి

### - ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప




**కూకట్‌పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి) :** జాతీయ రహదారి వారోత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప ఆధ్వర్యంలో వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉండాలని సూచించారు. అలాగే కారు వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# చిల్కానగర్ లో ఉచిత దంత వైద్య శిబిరం.




**ఉప్పల్, మార్చి14 ప్రజా జ్యోతి** చిలుకానగర్ డివిజన్ లోని మహిళా భవన్( బొడ్రాయి ) వద్ద మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మానస డెంటల్ క్లినిక్,డాక్టర్ శిరీష బిడిఎస్ (కాసుమోటిక్ డెంటల్ సర్జన్) పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరాన్ని శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సూచనలు ఇచ్చారు. దంత అవగాహన కల్పించడంతో పాటు సరైన దంత సంరక్షణపై సూచనలు, చిట్కాలు తెలిపారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఇలాంటి సేవ కార్యక్రమాలు పేదల పాలిట ఒక వరమని నిరుపేద కుటుంబాలు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని వారి దంత ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకోవాలని ఈ కార్యక్రమన్ని ఏర్పాటుచేసిన చిలకనగర్ మహిళా సమాఖ్య నిర్వాహకులకు అభినందించారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటిరోజు పరీక్షప్రశాంతం!



**మేడ్చల్, మార్చి 14 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ మండల పరిధిలో పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని 10 కేంద్రాలలో విద్యార్థులకు మొదటిరోజు పరీక్షను పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించినట్లు మండల విద్యాధికారి శంకరయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టమని చెప్పారు. 2145 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 2140 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ఐదు మంది పరీక్షకు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

## తొలిరోజు "పది" పరీక్షలు ప్రశాంతం

**-ఐదు కేంద్రాల్లో సజావుగా నిర్వహణ.. విద్యార్థుల అధిక హాజరు**



**చేవెళ్ల మార్చి 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల మున్సిపల్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. చేవెళ్ల మండల, మున్సిపల్ పరిధిలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి పరీక్షలను నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చేవెళ్ల ప్రభుత్వ పాఠశాలలో 150 మంది విద్యార్థులకు గాను 149 మంది హాజరయ్యారు. జడ్పీహెచ్ఎస్ ఆలూరు పాఠశాలలో 88 మందికి గాను 86 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో 300 మంది విద్యార్థులు ఉండగా అందరూ పరీక్షలకు హాజరయ్యారు. టీఎస్ మోడల్ స్కూల్‌లో 129 మందికి గాను 128 మంది, మోడల్ స్కూల్ రెండో కేంద్రంలో 126 మందికి గాను 123 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి పురం దాస్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. మొదటి రోజు ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని మండల అభివృద్ధి అధికారి హిమబిందుతో కలిసి సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. మొత్తంగా మొదటి రోజు పదో తరగతి పరీక్షలు చేవెళ్ల మండలంలో ప్రశాంతంగా, సజావుగా జరిగాయని అధికారులు తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎంఈఓ కమలాకర్**



**శామీర్ పేట్, మార్చి 14,(ప్రజాజ్యోతి)** ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో మార్చి --2026 పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయనీ మండల విద్యాధికారి కమలాకర్ తెలిపారు. మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేసి పరీక్షలను నిర్వహించారు. ఉమ్మడి శామీర్ పేట్ మండల వ్యాప్తంగా మొత్తం 1530 మంది విద్యార్థులకు పరీక్షలు కేటాయించగా, 1528 మంది హాజరయ్యారు. కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మండలంలోని 7పరీక్ష కేంద్రాలను తనిఖీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. తూముకుంటలోని విజ్ఞాన భారతి హై స్కూల్ లో ఒకరు, మజీద్ పూర్ లోని శ్రీ టీ చైతన్య హై స్కూల్ లో ఒక విద్యార్థి పరీక్ష కు హాజరు కాలేదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు విద్యాశాఖ అధికారీ కమలాకర్ తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి



**చేవెళ్ల, మార్చి 14 (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2.20 గంటల సమయంలో కేసారం గేటు దాటి జెమినీ కాలనీ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి వికారాబాద్ వైపు వెళు తున్న వికారాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (౦+--09-౸--0443) గ్లామర్ బైక్ (ఘ్రూ-31-దీశ-5798)ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వాసంశెట్టి శ్రీను తండ్రి రామకృష్ణ (27) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి. ముడిమ్యాల గ్రామంలో నివాసం ఉంటున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చేవెళ్ల పోలీసులు తెలిపారు.

# స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ కుమ్మరి బస్తీలో నిర్వహించిన లక్ష్మీ నరసింహస్వామి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, మార్చి 14 (ప్రజా జ్యోతి)** స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని కుమ్మరి బస్తీలో చాకలి పెంటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి 11వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమ్మరి బస్తీలో గత పది సంవత్సరాలుగా ఎంతో వైభవంగా పెంటయ్య నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రతి సంవత్సరం పాల్గొనడం జరుగుతుందని, ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా స్వామివారి కృప కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సుష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, నాయకులు నీరటీ రాజు, రేఖ గణేష్ గుప్తా, అజయ్, కోటేశ్వర్ గౌడ్, మహేందర్ రెడ్డి, కొనమొల శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మంచర్ల శ్రీనివాస్, మోహన్ రావు, జయసింహ, విట్టల్ నాథ్ గౌడ్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..



**కాప్రా, మార్చి 14 (ప్రజాజ్యోతి):** కుషాయిగూడలో మెట్రో ఉదయం తెలుగు, ఇంగ్లీష్ దినపత్రికలతో పాటు మెట్రో ఉదయం టీవీ తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు. కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మీడియా పాత్రపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీడియా ప్రజల సమస్యలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యత మీడియాపై ఉందన్నారు. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే మీడియా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొంతు శ్రీదేవి యాదవ్, కొత్త రామారావు, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, వద్దే జానయ్య యాదవ్, సుజాత, మెట్రో ఉదయం చైర్మన్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ చైర్మన్ సత్యనారాయణ, సిహెచ్. శ్రీహరి, రామ్మూర్తి, భద్రయ్య చారి, నాగిళ్ల బాల్ రెడ్డి, సింగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, సలహాదారులు బెలిదే అశోక్ గుప్తా, కోశాధికారి వి. రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరగాలి



**-మున్సిపాలిటీ చైర్మన్ జామ్ రవి**

**- ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో అన్నప్రసాద వితరణ**

**శామీర్ పేట్, మార్చి 14,(ప్రజాజ్యోతి)** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జామ్ రవి అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి లో అక్కన్న మాదన్న లు నిర్మించిన అతిపురాతనమైన శ్రీ విష్ణు శివాలయంలో శనివారం చైర్మన్ జాం. రవి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వార్ల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషంగా ఉండాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. మన ప్రాంతంలో ఉన్న పురాతన దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలవే కాకుండా, సాంస్కృతిక పరంపరను కొనసాగించేవన్నారు. అలాంటి పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతుందనీ, ప్రజల్లో ఐక్యత, సాన్నిహిత్యం మరింత బలపడుతుందన్నారు.
అనంతరం ఆలయ ధర్మకర్తలు అన్నదాత చైర్మన్ జామ్. రవి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు నీరజ్ గౌడ్, నవీన్ నాయక్, నాయకులు దత్తు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భూమేష్ గౌడ్, వేంకటగిరి ప్రసాద్, మురళీ గౌడ్, మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్, మేనేజర్ ఉష, రాజేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, ఆకుల నాగేష్, మున్సిపాలిటీ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్ బనేగా కో-ఆప్షన్ మెంబర్?

- చేవెళ్ల మున్సిపాలిటీలో రాజకీయ ఉత్కంఠ
- నోటిఫికేషన్ విడుదల.. 19 వరకు దరఖాస్తులు
- నలుగురికే అవకాశం.. ఆశావహుల హడావుడి
- ఎమ్మెల్యే చుట్టూ నేతల ప్రదక్షిణలు

**చేవెళ్ల, మార్చి 14 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో కో--ఆప్షన్ సభ్యుల రాజకీయాలు వేడెక్కుతున్నాయి. కో--ఆప్షన్ సభ్యులుగా ఎవరికి అవకాశం దక్కుతుందన్న అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కో--ఆప్షన్ బరిలో ఉన్న ఆశావహుల సంఖ్య అధికంగా ఉండటంతో తీవ్ర పోటీ నెలకొంది. ఎవరికి అవకాశం దక్కుతుందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. చేవెళ్ల పురపాలక సంఘంలో కో--ఆప్షన్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో స్థానిక రాజకీయ వర్గాల్లో కదలికలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తై చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి కో--ఆప్షన్ సభ్యుల పదవులపై పడింది. రంగారెడ్డి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయం కో--ఆప్షన్ సభ్యుల ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలని అధికారులు తెలిపారు. సాధారణంగా ఒక్కో మున్సిపాలిటీ పరిధిలో నలుగురికి కో--ఆప్షన్ సభ్యులుగా అవకాశం ఉంటుంది. దీంతో ఈ పదవులు ఎవరిని వరించనున్నాయన్న అంశంపై ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇప్పటికే పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు ఈ పదవుల కోసం ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశావహులు మున్సిపల్ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే చుట్టూ మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం. దీంతో కో--ఆప్షన్ సభ్యుల ఎంపిక స్థానిక రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

**ఎవరికి దక్కుతాయో..?**



మున్సిపాలిటీల్లో కో--ఆప్షన్ సభ్యుల ఎంపికకు పలు నిబంధనలు అమల్లో ఉంటాయి. సాధారణంగా నలుగురు సభ్యులను నియమించే సందర్భంలో పరిపాలన అనుభవం ఉన్న వారికి రెండు పోస్టులు కేటాయించే అవకాశం ఉంటుంది. అందులో ఒక పోస్టు మహిళకు రిజర్వు అయ్యే అవకాశముంది. మిగిలిన రెండు పోస్టులను అల్పసంఖ్యాక వర్గాలకు కేటాయిస్తారు. అందులో కూడా ఒక పోస్టును మహిళకు రిజర్వు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**అర్హతలు ఇవి**

కో--ఆప్షన్ సభ్యునిగా దరఖాస్తు చేసుకునే వారు మున్సిపల్ ఓటరు జాబితాలో నమోదు అయి ఉండాలి. అలాగే 21 సంవత్సరాలు పూర్తి అయి ఉండటం తప్పనిసరి. గతంలో చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులుగా పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా ఐదేళ్లపాటు సేవలందించిన వారు కూడా **అర్హులు.**
అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మహిళలు, పురపాలనలో అనుభవం కలిగినవారు, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ విభాగాల్లో గెజిటెడ్ అధికారులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన వారు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. కో--ఆప్షన్ సభ్యులుగా ఎంపికైన వారికి కౌన్సిలర్లతో సమానంగా హోదా ఉండటంతో పాటు మున్సిపల్ సమావేశాలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. నోటిఫికేషన్ విడుదలతో చేవెళ్ల మున్సిపాలిటీలో కో--ఆప్షన్ పదవులు ఎవరిని వరించనున్నాయన్నది ప్రస్తుతం స్థానిక రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

# సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలి

- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- ప్రగతి ప్రణాళికలో గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం
- ప్రతి సంక్షేమ పథక లబ్దిని పేదవారంతా పొందాలి
- అధికారులు పథకాల ప్రాధాన్యతను వివరించాలి



**యాచారం మార్చి 14 (ప్రజాజ్యోతి):** అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని ప్రతి సంక్షేమ పథక లబ్దిని పేద ప్రజలంతా పొందేలా పూర్తి బాధ్యత అధికారులపైన ఉందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో శనివారం గున్గల్, మొండిగౌరెల్లి, యాచారం, చౌదర్పల్లి, చింతుళ్ళలో ఎమ్మెల్యే అభివృద్ధి పనులను ప్రారంభించడంతోపాటు ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకోసం ప్రజా ప్రభుత్వమని అభివృద్ధి కోసం ప్రగతి ప్రణాళిక కార్యక్రమం బృహత్తరమైనదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అందిస్తోందని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా జీరో బిల్లు రావడంలేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో అధికారులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని చెప్పారు. అధికారులను సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని చెప్పారు. అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి వహించాలని సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించాలని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలని పనిచేసే అధికారులను గౌరవిస్తాం, పనిచేయని వారిని సహించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, సర్పంచులు బాసాని బుచ్చిరెడ్డి, మస్కు అనిత శరణం,మ కొలను రమాదేవి మల్లారెడ్డి, కేశమోని రాజు, ఆంబోజి రమేష్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మస్కు నరసింహ నాయకులు ఉప్పల భాస్కర్, తదితర నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.




# గ్యాస్ సిలిండర్లను బ్లాక్‌లో అమ్మిన వారిపై కఠిన చర్యలు

- మొయినాబాద్ తహసిల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరిక

**మొయినాబాద్: మార్చి 14 (ప్రజా జ్యోతి)** అమెరికా--ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడుతుందనే వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో మొయినాబాద్ మండలంలోని ఇండియన్ గ్యాస్ గోడౌన్‌ను ఎమ్మార్వో గౌతమ్ కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్యాస్ నిల్వలు, సరఫరా విధానం, వినియోగదారులకు అందుతున్న సేవలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో గౌతమ్ కుమార్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు స్పష్టం చేశారు. ప్రజలకు సరైన ధరకు, సమయానికి గ్యాస్ సిలిండర్లు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా అక్రమంగా సిలిండర్లు నిల్వచేసి అధిక ధరలకు విక్రయించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని ప్రజలకు అవసరమైన గ్యాస్ సిలిండర్లు ప్రస్తుతం సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. గ్యాస్ కొరతపై వస్తున్న వార్తలను నమ్మి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సాధారణంగా బుకింగ్ చేసుకుని గ్యాస్ సిలిండర్లు పొందాలని ప్రజలకు సూచించారు. మండలంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో గౌతమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మరియు ఆర్. ఐ. రాజేష్ పాల్గొన్నారు,



# ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది

- క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ దీపక్ జాన్
- చైర్మెన్ దీపక్ జాన్ ను కలసిన ఐసిపిసి సభ్యులు



**యాచారం, మార్చి 14 (ప్రజాజ్యోతి):** క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ను నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ. కె. దినాకర్, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఐసీపీసీలో సమస్యలతో పాటు గ్రేవియార్డ్స్‌కు సంబంధించిన అంశాలను వివరించారు. క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని దీపక్ జాన్ చెప్పారు. సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీద విద్యార్థులకు స్టైఫండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, ఉపాధి కోసం లోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. క్రైస్తవులపై లేదా చర్చిలపై దాడులు జరిగితే పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. రెండు, మూడు నెలల్లో జీఓ జారీ చేసి అర్హులైన పేద క్రైస్తవులకు వ్యాపారం ప్రారంభించేందుకు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినతి అందజేసిన వారిలో పలువురు ఉన్నారు.

# రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి** నాచారం హజ్రత్ బిలాల్ మసీదులో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిగారు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాల పంపిణీ, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిడాల రాజీ రెడ్డి సంతోష్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ ఖాదర్ జావీద్ మౌలానా మైనార్టీ జేఏసీ కన్వీనర్ సోను,ఎండీ పాషా,అజీమ్,ఎండీ రెహమాన్ ,ఎండీ జాఫర్ నాచారం సీనియర్ కాంగ్రెస్ నాయకులువాసునూరి ప్రకాష్‌రెడ్డి మామిడాల సంతోష్‌రెడ్డి మామిడాల రాజా రెడ్డి హెచ్ ఆర్ మోహన్ నెమలి కొండ సునీల్‌రెడ్డి జి కృష్ణరెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి ,రమేష్ గౌడ్ ,హబిసిగూడ డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాజేందర్ సునీల్ రెడ్డి,ఫసియుద్దీన్,కృష్ణ యాదవ్,అశ్వత్థామ రెడ్డి, నూతులకంటి రాజు, మహేశ్ యాదవ్,భావనా గౌడ్ రవియాదవ్ వెంకటేష్ వివి.రాజు రాజి రెడ్డి,సదానంద్రేవంత్ యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ ఉమా భరతమ్మ సుశిమిత విజయ అమ్మ మమత చందుమజీద్ కమిటీ సభ్యులు నాచారం కాంగ్రెస్ నాయకులు నాచారం హజ్రత్ బిల్లాల్ మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు మరియు పట్టణ ప్రజలు తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



# పానాదిలో సిసి రోడ్డు నిర్మాణం

**-ప్రజాధనం వృధా చేసే ఎత్తుగడ**

**-కందనెల్లి గ్రామ శివారులో సీసీ రోడ్డు నిర్మాణం**





**పెద్దముల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి :-** పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామ శివారులోని ఓ పానది బాటలో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేసేందుకు ఏర్పాటు చేశారు. ఇదంతా చూసిన గ్రామ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి యేటా వర్షాకాలంలో వరద నీళ్లు వెళ్లే ఈ కాలువలో ప్రభుత్వానిధుల (ప్రజాధనం వృధా)తో సీసీ రోడ్డు నిర్మాణం పనులు కొనసాగించడంతో ఆ గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ప్రజల రాకపోకల కోసం సిసి రోడ్లు నిర్మిస్తారు కానీ ఇక్కడ భిన్నంగా ఉందంటున్నారు. పశువులు, వ్యవసాయ పనుల కోసం వెళ్లే ఈ పానాదిలో ఏకంగా సీసీ రోడ్డు నిర్మించడం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారం చేతిలో ఉంది కదా అంటూ ప్రజా దానం ఇలా కూడా వినియోగించుకోవాలా అంటూ విమర్శిస్తున్నారు. కొందరు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. సొంత లాభర్జన కోసం ఏ మాత్రం అవసరం లేని ప్రాంతంలో సిసి రోడ్లు నిర్మించడం ఏమిటని గుర్తు చేస్తున్నారు.

# వికారాబాద్‌లో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

**- కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 14(ప్రజా జ్యోతి):** జిల్లాలో గృహ అవసరాలకు ఉపయోగించే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. గృహాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్‌పీజీ సరఫరా పూర్తిగా అందుబాటులో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో అవసరమైన మేర గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడానికి పగడ్బందీగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా మరియు మండల స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేయడం లేదా బ్లాక్ మార్కెటింగ్ చేయడం జరిగితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్--7 (నిత్యావసర వస్తువుల పరిరక్షణ చట్టం) ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.




# మొయినాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం

**- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**- చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ ఆధ్వర్యంలో సమావేశం**

**మొయినాబాద్: మార్చి 14 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు మొయినాబాద్ మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఈ సమావేశంలో ఆమోదించారు. మొత్తం రూ. 122 కోట్ల 95 లక్షల బడ్జెట్‌ను మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రతిపాదించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులకు ఈ నిధులను వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ ...మొయినాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపాలిటీ ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్, మున్సిపాలిటీ చైర్మన్ షాబాద్ సోనియా దర్శన్‌తో వైస్ చైర్మన్ గరుగు రాజు



ముదిరాజ్,పాటు మున్సిపాలిటీ కౌన్సిలర్లు సదువు శ్రీలత రాంమచందర్ ముదిరాజ్, బేగం బీ వజీర్, బిల్లపాటి కవిత ఎల్లేష్, షాబాద్ కిషన్, అమరేందర్ రెడ్డి, ముంజగళ్ళ మాణిక్యం, చాకలి యాదగిరి, మంచె శంకరయ్య, ముడిగొండ ప్రభాకర్ యాదవ్, పల్లగొల్ల విజయలక్ష్మి, మధ్యపాగ మహేష్, అవురం విక్రమ్ రెడ్డి, గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి, కర్రోల్ల శ్రీధర్, అప్పాల సంధ్య సురేష్ యాదవ్, జంగం గీత వనజాక్షి, పాటి పావని జగన్ మోహన్ రెడ్డి, చెగూర్ అరుణ రామకృష్ణ గౌడ్, కల్లెంల జగపతి బాబు, గునుగుర్తి శిరీష కిరణ్, గౌడ్ల అనసూయ యాదగిరి, ప్రియాంక, షేక్ వజీద్, పడమటి మమత రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

**- అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 14(ప్రజా జ్యోతి):** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జఫ్స్ బాయ్స్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయాలని, బయటి వ్యక్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించాలని ఆయన తెలిపారు. పరీక్షలు పారదర్శకంగా జరిగేలా సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, ఫ్యాన్లు, డెస్కులు, సరైన వెలుతురు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ భావిగి భద్రేశ్వర జాతర నూతన కమిటి నియామకం

**-చైర్మన్ గా మేడి మహేష్**

**-ఏడుగురికి డైరెక్టర్లుగా అవకాశం**

**--ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ**

**-డైరెక్టర్గా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు**

**-లింగమంతుల శంకర్**

**తాండూరు మార్చ్ 14 ప్రజా జ్యోతి :-** జిల్లాలోనే అత్యంత పేరుగాంచిన శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర నూతన కమిటీ ఏర్పాటు కోసం దేవదాయ శాఖ అధికారులు చైర్మన్ తో పాటు ఏడుగురు డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి యేటా జరిగే జాతర ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని దేవదాయశాఖ నూతన కమిటిని ఏర్పాటు చేసింది. జాతర ఉత్సవ కమిటి నూతన అధ్యక్షుడుగా తాండూరుకు చెందిన మేడి మహేష్, డైరెక్టర్లుగా శ్రావణ్ కుమార్, గాజుల విజయ్ కుమార్, లింగమంతుల శంకర్, శెట్టి





చంద్రకాంత్, మద్రిక చంద్రకాంత్, కోర్వార్ అంజలి, అగ్గనూర్ సాకేత్‌లను నియమించారు. ఈసందర్భంగా నూతన చైర్మన్ మేడి మహేష్, డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని నూతన కమిటీ ఏర్పాటులో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రుణపడి ఉంటామని చెప్పారు. వచ్చేనెల నుంచి జరుగనున్న జాతర ఉత్సవాలను అందరి సహకారంతో ప్రశాంతంగా నిర్వహించడం కోసం కృషి చేస్తామని చెప్పారు.

# ప్రజలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి

**- క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి**

**- ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన**

**- డాక్టర్ మజీద్ ఖాన్**

**బంట్వారం మార్చి 14 (ప్రజా జ్యోతి):** ప్రజలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని డాక్టర్ మజీద్ ఖాన్ అన్నారు, మండల కేంద్రంలోని శనివారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు, స్థానికంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మండల ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని డాక్టర్ మజీద్ ఖాన్ అన్నారు, శిబిరంలో వైద్యులు తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ మజీద్ ఖాన్ మాట్లాడుతూ,,, ప్రజలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వైద్యులు మండల ప్రజలు తదిదారులు పాల్గొన్నారు.



# మోమిన్‌పేట్‌లో సెల్ టవర్ ఎక్కి న్యాయం కోరిన మోహన్ రెడ్డి అనే వ్యక్తి



**మోమిన్ పేట్ మార్చి 14 (ప్రజా జ్యోతి)** మోమిన్‌పేట్ మండల కేంద్రంలో తన మేనకోడలు కనిపించకపోవడంపై న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మర్పల్లి మండలం సిరిపురం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి సెల్ టవర్‌పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, తన అక్క మొదటి భర్త మరణించడంతో ఆ భర్తకు పుట్టిన కూతురును తమ తమ్ముడు సంరక్షణలో ఉంచి ఆమె మరో వ్యక్తిని వివాహం చేసుకుని వెళ్లిపోయిందన్నారు. ప్రస్తుతం ఆ బాలికకు 17 సంవత్సరాలు ఉండగా ఒక కళాశాలలో చదువుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో సిరిపురం గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి అనే వ్యక్తి ఆ బాలికతో చనువుగా ఉంటున్నాడని తెలిసి గతంలో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి అతడిని మందలించామని తెలిపారు. అయినప్పటికీ, ఫిబ్రవరి 7, 2026న మోమిన్‌పేట్‌లో తాను కిరాయికి ఉంటున్న ఇంటి నుంచి సందీప్ రెడ్డి బాలికను తీసుకెళ్లాడని ఆరోపించారు. తన మేనకోడలు కనిపించడం లేదని మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పైగా తనను అవమానకరంగా మాట్లాడారని మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్ష్మారెడ్డి కారణంగా కేసు నమోదు చేయడం లేదని ఆరోపించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తన మేనకోడలుకు మాయమాటలతో మోసం చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం సెల్ టవర్‌పైకి ఎక్కిన మోహన్ రెడ్డిని పోలీసులు చర్చించి కిందకు దింపి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# అసెంబ్లీలో ఆశా వర్కర్ల సమస్యలు లేవనెత్తాలి: ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి

## - వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్స్



**బోయినపల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇప్పటికీ వారికి చట్టబద్ధమైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆశా వర్కర్లు పేర్కొన్నారు. శనివారం సీఐటీయూ నాయకులు పద్మ, వసంతల ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు బోయినపల్లిలోని ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకురాలు పద్మ మాట్లాడుతూ ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో ప్రజారోగ్య సేవలందిస్తున్నారని, ప్రభుత్వం వారి సేవలను గుర్తించి కనీస వేతనం రూ. 18,000 ఇవ్వాలని, మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు 15 రోజుల పాటు నిరవధిక సమ్మె నిర్వహించారని, అప్పటి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు. అలాగే రూ. 50 లక్షల ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పి. ఆర్. సి ఎరియర్స్, లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెలా పారితోషికాలు కూడా సమయానికి అందక ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎన్‌హెచ్ఎం కు నిధులు పెంచాలని ఎమ్మెల్యే మల్లారెడ్డిని కోరారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి అసెంబ్లీలో ఆశా వర్కర్ల సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వసంత, మమత, హేమలతతో పాటు ఆశా వర్కర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# హోప్ ఫౌండేషన్ సేవలు భేష్: కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు



**శేరిలింగంపల్లి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు అన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 175వ వారం అన్న ప్రసాద కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవ్ రావు, యువనాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా రాఘవ్ రావు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ కొండ విజయ్ కుమార్ తో పాటు సభ్యులను అభినందించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ

## - నలుగురు మధ్య హోరహోరి పోటీ

**బషీరాబాద్ మార్చి 14 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొంది ఈసారి మండల అధ్యక్ష పదవి ఎస్టి రిజర్వేషన్ కావడంతో పలువురు నాయకులు పోటీలో నిలిచారు. ముఖ్యంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రాము నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ధన్సింగ్, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహన్, మధ్య అధ్యక్ష పదవికి హోరాహోరీ పోటీ నెలకొన్నట్లు తెలుస్తుంది. అధ్యక్ష పదవిని దక్కించుకునేందుకు ఆశావాహులు పార్టీ ఉన్నత నాయకత్వాన్ని కలిసి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. అలాగే తమ అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తూ మద్దతు కూడగట్టుకుని ప్రయత్నాలు చేస్తున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఎవరిని ఎంపిక చేస్తారని విషయంపై కార్యకర్తలు నాయకుల్లో ఆసక్తి నెలకొంది పార్టీ అధిష్టానం త్వరలోనే అధ్యక్షున్ని ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి** ఉప్పల్ కుతుబ్షాహీ పెద్ద మసీదులో ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు, శుక్రవారం ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాల పంపిణీకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాజా మౌలానా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, ఈగ అంజయ్య ముదిరాజ్ బజార్ జగన్నాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, బూసం రఘునాథ్ రెడ్డి అస్లాం అజ్జు అల్లా భాషా జలీల, కాసిం, ఆసిఫ్ అన్వర్ పాషా, అఫ్జల్, ఇషాద్, ఆసిఫ్, సలీం, మినాజ్, నాగూర్ భాషా ఖాజా, రసూల్ మొహ్మద్ అష్రఫ్, మౌలాలి, జంగీర్ జబ్బార్ బజారు నవీన్ గౌడ్ రంగుల శేఖర్ ముదిరాజ్, జుబేద్, మోసిన్, వాయద్, కుతుబ్షాహి ఉప్పల్ పెద్ద మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పట్టణ ప్రజలు తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# రామచంద్రరావు కు శుభాకాంక్షలు తెలియజేసిన రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 14 (ప్రజాజ్యోతి):** బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ని మర్యాదపూర్వకంగా కలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఒకవైపు సంతోషం ఉన్నా, నా బాధ్యతలను మరింత పెంచిందన్నారు, ఇకపై తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున పోరాడే గొంతుకై ప్రజల కోసం, పార్టీ పటిష్టత కోసం మరింత శ్రమిస్తానని, తెలంగాణ రాష్ట్ర రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తానని, అలాగే తొందరలో రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలు లక్ష్యంగా పనిచేసి అత్యధిక డివిజన్లలో విజయం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# లక్ష్మీనారాయణ కాలనీ లో చకచకా అభివృద్ధి పనులు.

- 80 లక్షల తో అభివృద్ధి పనులు
- మరో రూ.42 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు
- పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. లక్ష్మీనారాయణ కాలనీలో నోబుల్ హోటల్ నుండి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ. 42 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను కోరారు ఈ పనులను ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. పైపు లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసి వెంటనే రూ. 80 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నట్టు గా వారు తెలిపారు అతి త్వరలోనే ఈ పనులను పూర్తి చేయనున్నట్లు గా తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షుడు లూకాస్, వెంకటరెడ్డి నాగేశ్వరరావు సల్లా ప్రభాకర్ రెడ్డి మధుబాబు, సందీప్,బ్రహ్మచారి, భాస్కర్,హరి, నిరంజన్ రావు, ఇస్మాయిల్, దుర్గాప్రసాద్, ఆర్టీసీ కుమార్, రాజశేఖర్, క్రాంతి, సంతోష్, కేశవ, రాములన్న వెంకటేశ్వరరావు యాదగిరి భాస్కర్, రామారావు, భాష, సుజాత, స్వరూప, శాంతమ్మ పాల్గొన్నారు

# చిల్కానగర్ మసీద్ ఈ నూర్ ఈ మదీనా మజీద్ లో ఇఫ్తార్ విందు

- ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి** రంజాన్ మాసం సహనం, దానం, సోదర భావానికి ప్రతీక అని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు చిల్కానగర్ డివిజన్లోని మసీద్ ఈ నూర్ ఈ మదీనా మజీద్ లో కమిటీ అధ్యక్షులు హనీఫ్ వారి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్టగా ఉపవాస దీక్షలు చేస్తారని భారత దేశంలోనే సర్వ మతాలు సమానమేనని, చిల్కానగర్ డివిజన్లో హిందూ ముస్లింలు గంగా జమున తహసీబు వలె సోదర భావంతో కలిసి ఉంటారని అది చిలుక నగర్ ప్రత్యేకత అని కొనియాడారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు అబ్బు బాయ్, మహమూద్, అల్తాఫ్ షఫీ, గౌస్, పెద్ద కాసిం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మాసా శేఖర్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బంటి గౌడ్, బాలు మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి):** మోండా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్రబోయిన బద్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో మారేడ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. మమత హాస్పిటల్, పార్థా డెంటల్, లయన్స్ ఐ హాస్పిటల్, బిగ్ టీవీ వారి సహకారంతో బద్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రులకు వెళ్లలేని వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు మందులు కూడా పొందాలని ఆయన సూచించారు. కంటి సమస్యలు ఉన్న వారికి అవసరమైన కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని, బద్రీనాథ్ యాదవ్ చేస్తున్న సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. తాను కూడా శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా



నిలుస్తున్నానని పేర్కొన్నారు. మంచి మనసుతో మరెందరో ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# ధనలక్ష్మి కాలనీలో నూతన త్రాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం

- పనులను పర్యవేక్షిస్తున్న భానుకా నర్మదా



**బోయిన్‌పల్లి, మార్చి 14 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని వార్డు నం. 1 ధనలక్ష్మి కాలనీలో నూతన త్రాగునీటి పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గత 20 రోజులుగా త్రాగునీటి పైపులైన్ ద్వారా మురికినీరు సరఫరా అవుతున్న సమస్యను కాలనీ వాసులు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన నర్మద వాటర్ వర్క్స్ విభాగం ఏఈ శశాంక్‌కు సమాచారం ఇచ్చి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఏఈ శశాంక్ అక్కడి పరిస్థితులను పరిశీలించి పాత పైపులైన్ స్థానంలో నూతన పైపులైన్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ విషయాన్ని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే నూతన పైపులైన్‌కు అనుమతి లభించడంతో శనివారం పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు పూర్తయిన తర్వాత కాలనీ వాసులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి రానుందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మల్లారెడ్డి, రవి, రాఘవయ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటీ హైదరాబాద్ 25వ ఆర్ డి షోకేస్‌లో ట్రస్ట్ ఇన్ టెక్నాలజీ

- 400కు పైగా పరిశోధన డెమోలు, పోస్టర్లు -- అకాడెమియా పరిశ్రమ విద్యార్థుల నుంచి విశేష స్పందన
- టెక్నాలజీ మనలను నియంత్రించకూడదు మనమే టెక్నాలజీని నియంత్రించాలి -- ప్రొఫెసర్ సందీప్ శుక్లా
- వికలాంగుల కోసం రూపొందించిన స్వయంచాలక ఆటోనమస్ సెల్ఫ్-డ్రైవింగ్ వీల్‌చైర్ ప్రదర్శన ప్రధాన ఆకర్షణలలో ఒకటి



**శేరిలింగంపల్లి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ నిర్వహిస్తున్న వార్షిక ఆర్‌డడి షోకేస్ 25వ ఎడిషన్ శనివారం గచ్చిబౌలి క్యాంపస్‌లో ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరిగే ఈ ప్రధాన కార్యక్రమం ఆదివారం ముగియనుంది. ప్రతి సంవత్సరం విస్తరిస్తూ వస్తున్న ఈ పరిశోధన ప్రదర్శనలో కృత్రిమ మేధస్సు (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఆల్గోరిథమ్స్, రోబోటిక్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో జరుగుతున్న తాజా అభివృద్ధులను పరిశోధకులు,పరిశ్రమ నాయకులు, విధాన నిర్ణేతలు మరియు విద్యార్థులు కలిసి పరిశీలించే అవకాశం లభిస్తోంది. ఐఐఐటీ హైదరాబాద్‌లో జరిగే ఈ ఆర్‌డడి షోకేస్ సంస్థ నిర్వహించే ప్రధాన వార్షిక పరిశోధన ప్రదర్శన. ఇందులో అధ్యాపకులు, విద్యార్థులు తమ తాజా పరిశోధన ప్రాజెక్టుల ,ప్రోటోటైపులు ,ఆవిష్కరణలను అకాడెమియా, పరిశ్రమలం, ప్రజలకు ప్రదర్శిస్తారు. ఈ చర్చలో సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నమ్మకం వంటి అంశాలపై కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. డాక్టర్ లక్ష్మీ ఈశ్వరి మాట్లాడుతూ... టెక్నాలజీ ఉత్పత్తులను రూపొందించే



సమయంలో సెక్యూరిటీని మొదటి దశ నుంచే పరిగణలోకి తీసుకోవడం జరగడం లేదని పేర్కొన్నారు. ప్రొఫెసర్ పాండురంగరావు మాట్లాడుతూ... సైబర్ సెక్యూరిటీ రంగంలో నైపుణ్య కలిగిన మానవ వనరుల కొరత ఉందని, విద్యా వ్యవస్థ,పరిశ్రమ అవసరాల మధ్య వ్యత్యాసం ఉందని చెప్పారు. కృష్ణ శాస్త్రి పెండ్యాల మాట్లాడుతూ దేశంలో సైబర్ నేరాల వల్ల సంవత్సరానికి వేల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని,భారీ స్థాయిలో వైద్య రికార్డులు వంటి డేటా దొంగిలింపులు డిజిటల్ నమ్మకంపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ప్యానెల్ సభ్యులు బలమైన జాతీయ సైబర్ సెక్యూరిటీ వ్యూహం అవసరం అని సూచించారు. ఏ ఐ, రోబోటిక్స్,డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లోని పరిశోధనలతో పాటు స్టార్టప్ ప్రదర్శనలు,పరిశ్రమ చర్చలు కూడా జరిగాయి. ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఆటోనమస్ సెల్ఫ్-డ్రైవింగ్ వీల్‌చైర్. ఇది వికలాంగుల మొబిలిటీని మెరుగుపరచడానికి రూపొందించబడింది. 3 ప్లైడర్ సెన్సర్లు, జెట్స్ ఓరియెంటెడ్ ప్రాసెసింగ్ వ్యవస్థ, ఆర్ వో ఎస్2 ఆధారిత సాఫ్ట్‌వేర్ ద్వారా ఇది పరిసరాలను గుర్తించి స్వయంచాలకంగా ప్రయాణించగలదు. అలాగే ఫ్లాపింగ్-వింగ్ రోబోట్స్, స్పిన్ డ్రోన్స్ వంటి ఆవిష్కరణలతో పాటు భూకంప నిరోధక సాంప్రదాయ గృహ నమూనాలు కూడా ప్రదర్శించబడ్డాయి.

# ఉప్పల్ రింగ్ రోడ్డుపై కట్టెల పొయ్యితో భారీ నిరసన

**- ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్**





**ఉప్పల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి** గ్యాస్ సిలిండర్ల కొరత సృష్టించి, ధరలను అడ్డగోలుగా పెంచి, సామాన్యుడి వంటింట్లో మంటలు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఉప్పల్ రింగ్ రోడ్డు వేదికగా యువజన కాంగ్రెస్ గర్జించింది!మోదీ దిష్టిబొమ్మ దహనం సిలిండర్లతో నిరసన ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్లను ప్రదర్శిస్తూ, రోడ్డుపైనే కట్టెల పొయ్యిపై వంట–వార్పు నిర్వహించి వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్రానికి హెచ్చరిక పంపారు. జక్కిడి శివచరణ్ రెడ్డి (రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు) మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, పేద ప్రజల నడ్డి విరుస్తోంది. పేద ప్రజలకు గ్యాస్ సిలిండర్స్ అందుబాటులోకి ఒచ్చేవరకు మరియు ధరలు తగ్గించే వరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ పోరాటం ఆగదు. ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ ఉప్పల్ గడ్డ సాక్షిగా కేంద్రానికి హెచ్చరిక.. గ్యాస్ సామాన్యుడికి అందుబాటులోకి రాకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారు. పేదల కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వదిలే ప్రసక్తే లేదు పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి!గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరతను తొలగించాలి!సామాన్యుడిపై మోపుతున్న భారానికి స్వస్తి పలకాలి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బొమ్మక్ అజయ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి చంద్రిక కార్యదర్శి శ్రీవిద్య కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మౌనిష్ యాదవ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్ ఇషాద్ ఖాన్ ఉప్పల్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు అశోక్ జయంత్ గౌడ్ ప్రశాంత్ గౌడ్ వాసు నాయక్ షాహిద్ యువజన కాంగ్రెస్ నాయకులు కాప్రా అరుణ్ వినీష్ బాపిరెడ్డి భాను బజార్ నవీన్ గౌడ్ రామ్ రాజ్ గౌతం శేఖర్ శివ రాజేష్ యువజన కాంగ్రెస్ నాయకులు మరియు ఆకారపు అరుణ్ టీం

# నాచారం ఓల్డ్ విలేజ్‌లో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు

**పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్**

**శాంతి సాయిజెన్ శేఖర్**



**ఉప్పల్ మార్చ్ 14 ప్రజా జ్యోతి** నాచారం ఓల్డ్ విలేజ్ లో కోటి ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఇదివరకే సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది ఒక రోడ్డు మాత్రం పెండింగ్ పడడంతో ఆ రోడ్డు కూడా ఈరోజు 8 లక్షల రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరిగింది. నాచారంలో దాదాపు ఇంకా ఏడు కోట్ల రూపాయల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ భూపాల్ రెడ్డి కట్ట బుచ్చన్న గౌడ్ ఈశ్వర్ గౌడ్ సాయిబాబా ఎల్లేష్ బస్తీ వాసులు పాల్గొన్నారు

# పనస ఉమారాణిని తలపై సుత్తితో కొట్టి చంపిన భర్త

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి14(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పసుమాముల గ్రామం వినాయక నగర్ కాలనీకి చెందిన పనస ఉమారాణి మృతి సంఘటనలో భర్తే నేరస్తుడు అనే విషయం పోలీసుల విచారణలో వెలుగు చూసింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పనస ఉమారాణి తమ బాత్రూం పైకప్పు పై ఉంచిన చీపురు కట్టను తీసుకోవడానికి నిచ్చెన వేసుకుని ఎక్కిన సమయంలో ఒక పెయింట్ డబ్బా ఆమె తలపై పడి చనిపోయిందంటూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందింది. దీనిపై మృతురాలి కూతుళ్లు సైతం తమ తల్లి మృతిపై అనుమానం వ్యక్తం చేయడం



**అనుమానాస్పద స్థితిలో గృహిణి మృతి**

అబ్దుల్లా పూర్ మెట్టు మార్చి 13 (ప్రజాజ్యోతి) అనుమానాస్పద స్థితిలో ఓ గృహిణి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పసువ ాముల గ్రామం వినాయక నగర్ కాలనీకి చెందిన పనస ఉమారాణి(39) అని గృహిణి ఇంటి పనులను చక్కబెట్టుకునే క్రమంలో భాగంగా బాత్రూం

జరిగింది. ఈ క్రమంలో హయత్ నగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని లోతుగా విచారించడంతో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతురాలి భర్త ఆంజనేయులు తలపై సుత్తితో కొట్టి చంపినట్లుగా నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. గత రెండు నెలల నుండి డబ్బుల విషయంలో అప్పుల విషయంలో ప్రతిరోజు తన భార్య ఉమారాణి గొడవ చేస్తుందని, తన పేరు మీద ఉన్న ఆస్తిని పిల్లల పేరు మీద రాయాలంటూ ఒత్తిడి చేస్తుందని, తనను చంపేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఉద్దేశంతో సుత్తితో తలపై బలంగా కొట్టి హత్య చేశానని నిందితుడు ఆంజనేయులు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. నేరస్తుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచయం జరిగిందని డిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# రామనామంతో మారుమొగిన సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం

**- శోభయమానంగా రాజాగోపుర శిఖర ప్రతిష్ట!**

**-పిఎస్ సి చైర్మన్ అరెకపూడి గాంధీ సమక్షంలో మహా కుంభాభిషేకం**



**శేరిలింగంపల్లి, మార్చ్ 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో బ్రహ్మశ్రీ శ్రీ కన్నేపల్లి శివరామ చంద్రమూర్తి గురువు స్వయం పర్యవేక్షణలో వేదవిధులైన బ్రాహ్మణోత్తవ ులచే.. అత్యంత వైభవంగా జరిగిన రాజాగోపుర శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, వారి సతీమణి శ్యామల దేవి. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... బ్రహ్మ శ్రీ శ్రీ కన్నేపల్లి శివరామ చంద్రమూర్తి గురువు స్వయం పర్యవేక్షణలో వేదవిధులైన బ్రాహ్మణోత్తములచే.. అత్యంత వైభవంగా జరిగిన రాజాగోపుర శిఖర ప్రతిష్టాపన మహోత్స వం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగినది పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. వేదపండితుల వేదఘోషల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయిందని అన్నారు. భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకుని భక్తిశ్రద్ధలతో శ్రీరాముని ఆశీస్సులు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికవాసులు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన మొయినాబాద్ సీఐ మల్లికార్జున రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీజేవైఎం నాయకులు

**- బదిలీ అయిన సీఐ పవన్ కుమార్ రెడ్డికి వీడ్కోలు**



**మొయినాబాద్: మార్చి 14 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ మల్లికార్జున రెడ్డిని స్థానిక బీజేవైఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొయినాబాద్ ప్రాంతంలో శాంతి భద్రతలు మెరుగ్గా కొనసాగాలని ఆకాంక్షిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. అదేవిధంగా ఇటీవల బదిలీపై వెళ్లిన సీఐ పవన్ కుమార్ రెడ్డికి కూడా నాయకులు వీడ్కోలు పలికారు. మొయినాబాద్‌లో తన పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ ఆయనకు అభినందనలు తెలియజేశారు. పోలీస్ శాఖలో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనప్పటికీ పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉండి సహకారం అందించాలని కోరారు. నూతన సీఐ మల్లికార్జున రెడ్డి నాయకత్వంలో మొయినాబాద్‌లో శాంతి భద్రతలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు వన్నాడ శివకుమార్, రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, విజయ రెడ్డి, మధు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అశోక్ చారి, కనక మామిడి వార్డు సభ్యులు మహేష్ యాదవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

